క్లుప్తంగా

చర్యలు తప్పవు

చిల్పూరు : ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని నష్కల్ ఆకేరు వాగు నుంచి ఆదివారం అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో చిన్నపెండ్యాల వద్ద ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. యజమాని చేపూరి సురేష్‌పై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి 'సోమన్న' పేరు పెట్టాలి

పాలకుర్తి : తెలుగు విశ్వవిద్యాలయానికి ఆదికవి పాల్కురికి సోమన్న పేరు పెట్టాలని పట్టభద్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర వెంకన్న కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి సోమన్న పేరు పెట్టడం సమంజసంగా ఉంటుందని అన్నారు.

ఎస్సైకి సన్మానం



చిల్పూరు : ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.నవీన్‌కుమార్‌ను మల్కాపూర్ గ్రామానికి చెందిన రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా నాయకుడు ఎడవెల్లి మాధవరెడ్డి, రైతు సంఘం నాయకుడు కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని వారు శాలువాతో సన్మానించారు.

ఆర్థికసాయం

లింగాలఘణపురం : మండలంలోని గుమ్మడవెల్లికి చెందిన గోసంగి శ్రీనివాసు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని ఆదివారం మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్, మాజీ సర్పంచ్ శ్రీపాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

దేవరుప్పుల : కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి తల్లి లచ్చమ్మ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మున్పహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు.

తాగునీరు సరఫరా



చిల్పూరు : మండలంలోని ఎర్రకుంటతండాలో వారం రోజులుగా తాగునీరు రావడం లేదని ఖాళీ బిందెలతో స్థానికులు శనివారం నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న భగీరథ డీఈ వేణుగోపాల్ గ్రామానికి చేరుకుని సిబ్బందితో కలిసి సమస్య పరిష్కరించారు. ఇక నుంచి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా మోటార్ ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు ఉన్నారు.

రాఖీ కొనుగోళ్ల సందడి



దేవరుప్పుల : రక్షాబంధన్‌ను పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో రాఖీ దుకాణాల వద్ద సందడి నెలకొంది. వినూత్న మైన డిజైన్‌లతో తయారు చేసిన రాఖీల అమ్మకాలు జోరు కొనసాగుతుంది.

అన్నకు ప్రకృతి రాఖీ



చిల్పూరు : రాఖీ పండుగ అంటే మార్కెట్‌లో దొరికే రకరకాల రాఖీలను కొనుగోలు చేసి అ న్నలకు కట్టి దీవెనలు అందుకుంటారు. కానీ మండలంలోని మల్కాపూర్‌లో మాజీ ఎంపీటీసీ మునిపల్లి ప్రభాకర్‌కు ప్రకృతి పరంగా రెండు మామిడి ఆకులు, మధ్యలో గులాబీ పు వ్వు, పసుపు పూసిన దారంతో తయారు చేసి ఆ దివారం అన్న చేతికి కట్టి ఆశీస్సులు తీసుకుంది.

శిశుమందిర్‌లో..



జనగామ రూరల్ : జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతి శిశుమందిర్‌లో ఆదివారం ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. పండుగ విశిష్టతను ప్రధానోపాధ్యాయుడు బాలనర్సయ్య విద్యార్థులకు వివరించారు.

చిల్పూరు: సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నర్మెట: పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ కులస్తులు



తరిగొప్పుల: పాపన్న జయంతి వేడుకలో పాల్గొన్న నాయకులు



పోరాటయోధుడు సర్వాయి పాపన్న

బహుజనుల పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నను నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు పిలుపునిచ్చారు. ఈ మేరకు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఆయా మండలకేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు గడ్డపై తిరుగుబాటు చేసి 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను పాలించిన గొప్ప బహుజన వీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. కాగా దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్మారక విగ్రహాన్ని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, పల్ల సుందర్‌రామిరెడ్డి, సోమ సుందర్, బస్వ మల్లేషం ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో గౌడ సంఘం నాయకులు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



దేవరుప్పుల: సీతారాంపురంలో పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన దాతలు



పాలకుర్తిలో..



లింగాలఘణపురం: గౌడ సంఘం ఆధ్వర్యంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: తానేదార్‌పల్లిలో..



బచ్చన్నపేటలో..



రఘునాథపల్లి: మండలగూడెంలో..



కొడకండ్ల : ఏఎస్సైని సన్మానిస్తున్న నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో పాపన్న జయంతి వేడుకలు



జఫర్‌గఢ్ కోటలో..



చిల్పూరు: పల్లగుట్టలో..



జనగామ రూరల్ : బీఎస్పీ ఆధ్వర్యంలో..




జనగామ రూరల్ : గోపా సంఘం ఆధ్వర్యంలో..



రఘునాథపల్లి: పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

అటెన్షన్ ప్లీజ్



మురుగునీటితో కంపు

మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. వీధుల లో పిచ్చి మొక్కలు పెరిగి మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. మురుగునీటిలో ఈగలు, దోమలు వృద్ధి చెందడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.వీధి లైట్లు లేక రాత్రిళ్లు బయటకు వెళ్లాలంటే గ్రామస్తులు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మురుగు నీటిని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

– బచ్చన్నపేట

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి
ఫోన్‌నంబర్ : 9966451766

నేడు తహసీల్‌లో ప్రజావాణి

రఘునాథపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పురం యుగేందర్ ఆదివారం ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి నిర్వహిస్తామన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని పౌరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

జూనియర్ వైద్యురాలికి నివాళి

మడికొండ: కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యకు నిరసనగా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మడికొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కాలనీవాసులు కొవ్వొత్తులతో ఆదివారం నివాళులర్పించారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

బచ్చన్నపేట : మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అలా ఇచ్చిన తల్లిదండ్రులపైనే కేసులను నమోదు చేస్తామని ఎస్సై కంకల సతీష్‌కుమార్ సూచించారు.ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాహనాలను అతి వేగంగా, ముగ్గురు కూర్చొని వెళ్లరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలను నడపకూడదని, అది చాలా ప్రమాదమని ఎస్సై సతీష్‌కుమార్ హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను రోడ్లపై నడపరాదన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి కలిగి ఉండాలని, డ్రంకెన్ డ్రైవ్ చేస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. ఆటోలలో పరిమితిని మించి ప్రయాణికులను తీసుకుపోరాదని చెప్పారు. కానిస్టేబుళ్లు అనిల్, రాకేష్, జమాల్ పలువురు పాల్గొన్నారు.



డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేస్తున్న ఎస్సై సతీష్‌కుమార్

నేడు విస్తృతోపన్యాసం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ 48వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 19న మధ్యాహ్నం 3గంటలకు క్యాంపస్‌లోని పరిపాలన భవనం సెనెట్‌హాల్‌లో విస్తృతోపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా కేయూ ఇన్‌చార్జ్ వీసీ వాకాటి కరుణ హాజరవుతారని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ పాల్గొని న్యాక్ అక్రిడిటేషన్ ర్యాంకింగ్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే అంశంపై విస్తృతోపన్యాసం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరుకావాలని రిజిస్ట్రార్ కోరారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

బచ్చన్నపేట : గ్రామంలోని పరిసరాలను, తమ ఇంటి చుట్టూ చెత్తా చెదారం లేకుండా ప్రతి ఒక్కరూ చూసుకోవాలని మండలంలోని కొడవటూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బృంగి రూపాచైతన్య సూచించారు. ఆదివారం గ్రామంలో పలు వీధుల లో దోమల మందును పిచికారీ చేయించారు. అలాగే పారిశుద్ధ్యం పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ ఉన్నట్లయితే అందులో ఈగలు, దోమలు పెరిగి గుడ్లను పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తాయని అన్నారు. దోమ కాటు వల్ల జ్వరాలు ప్రబలే అవకాశ ఉంటుందని తెలిపారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రతి మహిళ తమ ఇంటిలోని చెత్తను తప్పకుండా ఇంటి ముందుకు వచ్చే జీపీ ట్రాక్టర్‌లో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ, ఆశ కార్యకర్తలు, జీపీ సిబ్బందిచ పలువురు పాల్గొన్నారు.



కొడవటూర్‌లో దోమల నివారణ మందును పిచికారీ చేస్తున్న జీపీ సిబ్బంది

రైతుబాంధవుడు సీఎం రేవంత్‌రెడ్డి



ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడకండ్ల : అన్నదాతల రుణమాఫీ చేసి రైతు బాంధవుడిగా సీఎం రేవంత్‌రెడ్డి నిలిచాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. రుణమాఫీని హర్షిస్తూ ఆదివారం మండలకేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో కీసర సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిల చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించి రుణమాఫీ అయిన రైతులను సన్మానించారు. అనంతరం పాలకుర్తి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నాయకులు నిరంజన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రాజేష్ నాయక్, వీర్యా నాయక్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

దేవరుప్పుల : పాలకుర్తి నియోజకవర్గ ప్రజా సంక్షేమమే ఝాన్సీరెడ్డి ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదినం సందర్భంగా మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బాగాల మాలతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం సీతారాంపురం అనాథ శరణాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ధర్మారెడ్డి, పాండు కృష్ణ, ఉప్పలయ్య, రతన్‌జీ, గణేష్, యాకస్వామి, సజ్జన్,అనిల్, రమేష్, సుధాకర్, ఉమేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అన్నదానం

పాలకుర్తి టౌన్/పాలకుర్తి : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, అన్నదానం, ఆస్పత్రిలో బెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తిరుపతి రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకను కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ పులి గణేష్, తీగారం మాజీ ఉప సర్పంచ్ మొగుల్ల కుమార్, మార్గం ఫౌండేషన్ మార్గం సాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పాలకుర్తి: అన్నదానం చేస్తున్న నాయకులు



దేవరుప్పుల: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు

స్టేషన్‌ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఘన్‌పూర్ శివారులోని పోచమ్మ ఆలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం గ్రామస్తులు పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించారు. సాయంత్రం డప్పు చప్పుళ్లతో వివిధ కుల పెద్దలు, మహిళలు సామూహికంగా గ్రామదేవతకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.

ఘనంగా బోనాలు

బచ్చన్నపేట : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేసిరెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లిలో బీరప్ప బోనాలను చేయగా, గోపాల్‌నగర్‌లో దుర్గామాతకు, పోచమ్మ తల్లికి బోనాలు చేశారు. ఒగ్గు డోలు చప్పుళ్లు, విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో మహిళలు బోనాలు సమర్పించారు.

పోచమ్మ ఆలయానికి ముస్తాబు

చిల్పూరు : పల్లగుట్టలోని పోచమ్మ ఆలయానికి చిల్పూరు ఆలయ శాశ్వత అభివృద్ధి దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు ముస్తాబు చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పోచమ్మ తల్లి దీవెనలు ఉండాలని కోరుకున్నారు.



బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లిలో ఒగ్గు డోలు విన్యాసాలతో బోనాలు తీసుకువెళ్తున్న మహిళలు



ఘన్‌పూర్‌లో పోచమ్మగుడి వద్ద భక్తుల సందడి



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో..

ధర్నాను విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్ : రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21 సీపీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రైతువేదిక వద్ద చేపట్టనున్న ధర్నాను రైతులు విజయవంతం చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి జువారి రమేశ్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. అనేక మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెట్టకుండా రైతులందరికి పంట రుణాలు మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో రైతులు సాకి సాంబయ్య, కదారి సమ్మయ్య, ఎల్లయ్య, హరిలాల్, రాములుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేశ్